నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 29-04-2026

# సాహితీ లహరి






## ఓయూలో నందిని సిధారెడ్డికి

# ఆత్మీయ అభినందన

**ఉస్మానియా విశ్వవిద్యాలయం, (నినాదం):**



ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి డా. నందిని సిధారెడ్డి గారికి ఆర్ట్స్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు డా. ఏలె విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య ఎం. లింగప్ప, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. కాశీం, పూర్వాధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని డా. ఎస్. రఘు నిర్వహించారు. ఎం.ఏ తెలుగు విద్యార్థులు "నాగేటి సాలల్లో నా తెలంగాణ" పాటను ఆలపించి సభను ఆకట్టుకున్నారు. ప్రముఖ విమర్శకులు డా. బెల్లంకొండ సంపత్ కుమార్ "అనిమేష" కావ్యాన్ని విశ్లేషిస్తూ కరోనా కాలపు సామాజిక వాస్తవాలు, మానవీయ విలువలు, ప్రకృతి-మనిషి సంబంధాలను వివరించారు. అతిథులు నందిని సిధారెడ్డి గారి సాహిత్య సేవలను కొనియాడుతూ, ఆయన రచనల్లోని సామాజిక చైతన్యం, తెలంగాణ భావజాలాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా "అనిమేష" కావ్యాన్ని 22 భారతీయ భాషల్లోకి అనువదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. నందిని సిధారెడ్డి గారు మాట్లాడుతూ తాను పొందిన అనేక అభినందన సభల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ నిర్వహించిన ఈ సభ ఎంతో ఆత్మీయంగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థులు కవిత్వాన్ని ప్రేమించాలని, పురస్కారాల కోసం కాకుండా అంతరంగ అనుభూతి కోసం రచనలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రత్యేక కవితా పఠనం నిర్వహించి, పాల్గొన్న వారికి పుస్తకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, డాక్టర్ బానాల శ్రీనివాసరావు, పరిశోధక విద్యార్థులు, పిజి విద్యార్థులు, అనేక కళాశాలల విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.









